● మంచిర్యాల జనగర్జన



◄ ప్రజా ఆశీర్వాద సభ వేదికపై నుంచి నమస్కరిస్తున్న సీఎం కేసీఆర్

ప్రజా ఆశీర్వాద సభలో జన సందోహం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు

ప్రజా ఆశీర్వాద సభ వేదికపై గులాబీల జెండలే రామక్క.. పాటకు నృత్యం చేస్తున్న మహిళా నాయకులు





బీఆర్ఎస్ కండువాలు కప్పుకొని సభకు తరలివస్తున్న మహిళలు

# మంచిర్యాలలో జన హోరు

## ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్

● వేలాదిగా తరలివచ్చిన శ్రేణులు, ప్రజలు ● సీఎం ప్రసంగానికి విశేష స్పందన ● గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం

కాంగ్రెసాయన మూడు గంటలే కరెంటిస్తాం. ధరణి తీసేస్తాం. రైతుబంధు దండుగ అని మాట్లాడుతున్నడు. వాళ్లకు ఓటేస్తే 'ఎల్లమ్మ కూడ బెడితే.. మల్లమ్మ మాయం చేసింది' అన్నట్లు ఉంటది. ఈ పదేండ్ల కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతది.

"

గత ప్రభుత్వాల కాలంలో నీళ్లకు గోస పడ్డాం. చేనేత కార్మికుల ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు చూశాం. భయంకరమైన వలసలు చూసి చలించిపోయా. వ్యవసాయానికి పొద్దాక జెరంత కరెంట్.. తెల్లందాక జెరంత కరెంట్. ఆడికి పోతే షాక్‌లు కొట్టి సచ్చిపోవుడు.. పాములు కరుసుడు వంటి బాధలు పడ్డాం. అన్ని పోగొట్టి సాగును స్వర్ణయుగం చేశాం.



జై బీఆర్ఎస్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ తరలివస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**మంచిర్యాల నియోజకవర్గంలో** శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది. మంచిర్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ నస్పూరులోని కొత్త కలెక్టరేట్ సమీపంలోగల మైదానంలో నిర్వహించిన సభ జనప్రభంజనాన్ని తలపించింది. బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. సీఎం కేసీఆర్ హెలీక్యాప్టర్‌లో రాగానే.. జనం కేరింతలు కొట్టారు. కేసీఆర్ సభా వేదిక మీదకు రాగానే జనం చేతులు ఊపుతూ అభివాదం చేశారు. గ్యాలరీల్లో ఉన్న వారంతా ఒకరికంటే.. మరొకరు పోటీపడి నినాదాలు చేయడం, ఈలలు వేయడం చేశారు. చిరుజల్లులు పడుతున్నా లెక్క చేయకుండా కేసీఆర్ ప్రసంగం విన్నారు. అనుకున్నదానికంటే రెండింతలు జనం ఎక్కువగా రావడంతో నిర్వాహకులు అవాక్కయ్యారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతున్నంత సేపు చప్పట్లు, కేరింతలు, జై తెలంగాణ నినాదాలతో ఉర్రూతలూగించారు. రైతుబంధు దుబారానా.. అది ఉండాల్నా.. వద్దా.. కరెంట్ 24 గంటలు ఉండాల్నా.. వద్దా.. ధరణి కావాల్నా వద్దా.. అని సీఎం ప్రశ్నించినప్పుడు సభలో ఉన్న వేలాది మంది కావాలంటూ ముక్త కంఠంతో చెప్పడం హైలెట్‌గా నిలిచింది. సభకు వచ్చిన వారి ఉత్సాహాన్ని చూసి సీఎం కేసీఆర్ మరింత జోష్‌తో మాట్లాడారు. 'తలాపున పారుతుంది గోదారి.. మన చేను, మన చెలక ఎడారి.. ఎల్లమ్మ కూడ బెడితే మల్లమ్మ మాయం చేసింది అన్నట్లు..' అని ప్రసంగంలో సీఎం కేసీఆర్ మాట్లాడినప్పుడు జనం నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. సభ విజయవంతం కావడంతో శ్రేణుల్లో నూతనోత్తేజం కనిపించింది. ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు, ఎంపీ వెంకటేశ్‌నేతకాని, నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ పాల్గొన్నారు. *- మంచిర్యాలటౌన్, నవంబర్ 24*



ప్రజా ఆశీర్వాద సభలో గులాబీల జెండలే రామక్క.. పాటకు నృత్యం చేస్తున్న మహిళలు



ప్రజా ఆశీర్వాద సభలో గులాబీ జెండాలు ఊపుతూ నినాదాలు చేస్తున్న యువకులు




మంచిర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు, వేదికపై ప్రజాప్రతినిధులు